పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

న్యూట్రీషన్ కిట్లు అందజేస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి కలెక్టరేట్, జూన్ 28 : పౌష్టికాహారంతోనే ఆరోగ్యంగా ఉంటారని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి కిశోర బాలికలకు సూచించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో గర్ల్ చైల్డ్ న్యూట్రీషన్ కిట్లను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సరైన పోషక ఆహార విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలన్నారు. ఆడపిల్లల మనుగడ, రక్షణ, సాధికారత సాధించాలంటే చదువే ముఖ్యమని పేర్కొన్నారు. ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటించాలని విద్యార్థినులకు సూచించారు. జిల్లాలో కిశోర బాలికలకు 360 కిట్లను అందజేశామన్నారు. 16 వస్తువులతో కూడిన ఈ కిట్‌లోని ప్రతి వస్తువును ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి లలితా కుమారి, డీసీపీవో రత్నం, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయ కర్త పల్లవి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

సర్కారు బడుల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు అమ్మ ఆదర్శ పాఠశాలలో చేపట్టిన మరమ్మతులు, పెండింగ్ పనులను వారంలోపు పూర్తి చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పలు సూచనలు చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డీఈవో వెంకటేశ్వర్లు, డీఆర్డీవో పీడీ జ్యోతి, పంచాయతీ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

- అనంతరం నిర్వహించిన కేజీబీవీ జిల్లా కోఆర్డినేటర్ల సమావేశం, మహిళా సాధికారత సమావేశంలో ఆమె మాట్లాడారు.

రోడ్డుపై డ్రైనేజీ నిర్మాణం

రోడ్డుపై డ్రైనేజీ పైపులు నిర్మించి మ్యాన్‌హోల్ ఏర్పాటు చేసిన దృశ్యం

సంగారెడ్డి, జూన్ 28 : రవాణా సౌకర్యం నిమిత్తం గ్రామాలకు వెళ్లేందుకు ప్రభుత్వం వేసిన రోడ్డుపై వెంచర్ యాజమాన్యం డ్రైనేజీ పైపులు వేసి మ్యాన్‌హోల్స్ ఏర్పాటు చేశారు. ప్రభుత్వం వేసిన రోడ్డుపై అన్నపూర్ణ కౌంటీ వెంచర్ పొడవునా డ్రైనేజీ పైపులు నిర్మాణం చేసి తమదే రోడ్డు స్థలమని దబాయిస్తున్న యాజమాన్యం. సదాశివపేట మండల పరిధిలోని నాగ్సన్‌పల్లికి 65వ జాతీయ రహదారి నుంచి 2014లో అప్పటి ప్రభుత్వం 33 ఫీట్ల నక్షబాటగా గ్రామస్తులు వేసుకున్న దాన్ని ప్రభుత్వం రోడ్డుగా నిర్మాణం చేసి రవాణాను మెరుగుపర్చింది. అనంతరం 2015లో ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ అధికారులు తారు రోడ్డును వేసి సౌకర్యాన్ని మెరుగుపర్చారు. దీంతో ఆ రోడ్డు వేయడంతో చిన్నచిన్న పరిశ్రమలు వచ్చి గ్రామానికి పన్నుల రూపంలో ఆర్థికంగా బాసటగా నిలుస్తున్నాయి. పంచాయతీరాజ్ రోడ్డుపై అన్నపూర్ణ కౌంటీ వెంచర్ యాజమాన్యం డ్రైనేజీ నిర్మాణం చేస్తున్న అధికారులు చోద్యం చూస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అలాగే వెంచర్ చేసినంత దూరం రోడ్డు పొడవునా తారు రోడ్డు నిర్మాణం చేసి తానే రోడ్డును 33 ఫీట్లకు పెంచానని దబాయించడం మరో విశేషం. గతంలో గ్రామానికి వేసిన రోడ్డు గుంతలమయంగా మారింది. కేవలం అన్నపూర్ణ కౌంటీ వెంచర్ పొడవునా మాత్రం తారు రోడ్డు వేసుకుని ప్లాట్లను విక్రయిస్తున్నారు. ఈ రోడ్డుపై నిత్యం రవాణా చేసే గ్రామస్తులు, గ్రామ సందర్శనకు వచ్చే అధికారులకు కనిపించకపోవడం శోచనీయం. ప్రత్యేకాధికారుల పాలనలో గ్రామంతో పాటు గ్రామ శివారులో వెలుస్తున్న వెంచర్లపై దృష్టి సారించాల్సిన కార్యదర్శి పట్టించుకోకపోవడం దురదృష్టకరమని గ్రామస్తుల సమాచారం. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగంలో ఏ గ్రామానికి వేసిన రోడ్డైనా కనీసం 33 ఫీట్లకు తక్కువ ఉండరాదని అధికారులు స్పష్టం చేశారు. త్వరలో గ్రామానికి వెళ్లే రోడ్డు పనులు ప్రారంభిస్తారని, నిధులు మంజూరయ్యాయని గ్రామస్తులు తెలిపారు.

- అన్నపూర్ణ కౌంటీ వెంచర్ నిర్వాకం
- చోద్యం చూస్తున్న అధికారులు
- వెంచర్ పొడవునా తారు రోడ్డు వేసిన యాజమాన్యం
- గ్రామానికి వెళ్లే రోడ్డంతా గుంతల మయం

మా దృష్టికి రాలేదు..

అన్నపూర్ణ కౌంటీ వెంచర్ యాజమాన్యం రోడ్డుపై డ్రైనేజీ పైపులైన్ వేస్తున్న విషయం మా దృష్టికి రాలేదు. సందర్శించి చర్యలు తీసుకుంటాం. రోడ్డుపై నిర్మిస్తే నోటీసులు జారీ చేసి అక్రమమని తేలితే నిర్మాణాలను తొలిగిస్తాం. గ్రామస్తులు కూడా అధికారుల దృష్టికి తీసుకురాకపోతే ఎలా తెలుస్తుంది. రోడ్డు నిర్మాణ పనులు చే పట్టాలని విన్నవిస్తారు. కానీ ఇలాంటి విషయాలు మా దృష్టికి తీసుకురారు.

- సుభాశ్, డిప్యూటీ ఇంజినీర్, పంచాయతీరాజ్, సదాశివపేట

తగిన మోతాదులో ఎరువులు వేయాలి

మనూరు, జూన్ 28 : రైతులు పంటపొలాల్లో తగిన మోతాదులో ఎరువులు వాడాలని జిల్లా వ్యవసాయ అధికారి అంబిక సోని అన్నారు. శుక్రవారం మండలపరిధిలోని మాయికోడ్ శివారులో నారాయణఖేడ్ ఏడీఏ నూతన్ కుమార్‌తో కలిసి పత్తి, పెసర, మినుము పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పంట సాగు సమయంలో మాత్రమే డీఏపీ లేదా సేంద్రియ ఎరువులు వాడాలన్నారు. అనంతరం ఫరిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించి రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మలని సూచించారు. కార్యక్రమంలో ఏవో శ్రీనివాస్ రెడ్డి, ఏఈవో సంగమేశ్వర్, రైతులు రాజ్‌కుమర్, శ్రీనివాస్, బస్వరాజ్, గోపాల్ రెడ్డి, పాల్గొన్నారు.

భూసారాన్ని పెంపొందించుకోవాలి

కల్హేర్, జూన్ 28 : రైతులు పచ్చిరొట్ట ఎరువులను వాడి భూసారాన్ని పెంపొందించుకొని అధిక దిగుబడులను సాధించాలని నారాయణఖేడ్ ఏడీఏ నూతన్‌కుమార్ తెలిపారు. శుక్రవారం మునిగేపల్లి, నాగదర్ గ్రామ శివారుల్లో వరి నారుమడులు, పచ్చిరొట్ట ఎరువు సాగును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఈవోలు భాస్కర్, కృష్ణవేణి పాల్గొన్నారు.

నేడు తారా కళాశాలలో జాబ్ మేళా

సంగారెడ్డి కలెక్టరేట్, జూన్ 28 : తారా ప్రభుత్వ కళాశాలలో టీఎస్‌కేసీ ఆధ్వర్యంలో స్కోవ్ సహకారంతో ఈ నెల 29న ఉదయం 9.30 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ కేఎస్ఎస్ రత్నప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఎస్సీ, బీకాం, ఎంఎస్సీ, ఎంబీఏ పూర్తి చేసిన వారితో పాటు డిగ్రీ అభ్యర్థులు కూడా అర్హులని స్పష్టం చేశారు. ఎంపికైన అభ్యర్థులకు వేతనంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ, భోజన సదుపాయాలు ఉంటాయన్నారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ మెమోలతో పాటు రేషన్ కార్డ్, ఆధార్ ధ్రువపత్రం, 2 పాస్ పోర్ట్ సైజు ఫొటోలు, ఆధార్ తదితర పత్రాలతో హాజరు కావాలని కోరారు. టీస్‌కేసీ ఆధ్వర్యంలో జరిగే ఈ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 7989239115 నంబరులో సంప్రదించాలన్నారు.

భూముల రిజిస్ట్రేషన్లపై ఫిర్యాదు చేస్తా..

విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్, జూన్ 28 : భూముల రిజిస్ట్రేషన్ల విషయమై నియోజకవర్గంలోని అన్ని మండలాల తహసీల్దార్లపై ఏసీబీ, విజిలెన్స్‌తో పాటు ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి, జిల్లా కలెక్టర్‌లకు ఫిర్యాదు చేయనున్నట్లు మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నారాయణఖేడ్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్‌రెడ్డి, తహసీల్దార్లను అడ్డు పెట్టుకొని భూముల క్రయవిక్రయాల్లో ముడుపులు దండుకుంటున్నారని ఆరోపించారు. ఫామ్‌ల్యాండ్ యజమానులు, రియల్‌ఎస్టేట్ వ్యాపారులకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు తన అనుమతితోనే జరగాలని ఎమ్మెల్యే, తహసీల్దార్లను ఆదేశించిన మేరకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్లాట్ బుక్ చేసుకున్నప్పటికీ వారి రిజిస్ట్రేషన్లు చేయడం లేదన్నారు. ఎమ్మెల్యే ఆదేశిస్తేనే రిజిస్ట్రేషన్ చేస్తామని తహసీల్దార్లు, క్రయవిక్రయదారులను ఎమ్మెల్యే వద్దకు పంపుతున్నారన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాల్సిన ఎమ్మెల్యే బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడడం ఏంటని ప్రశ్నించారు. సమావేశంలో పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు నగేశ్, నాయకులు రవీందర్‌నాయక్, ముజామిల్, పార్శెట్టి సంగప్ప, దత్తు, వెంకట్ ఉన్నారు.

ఘనంగా జడ్పీ చైర్‌పర్సన్ పుట్టినరోజు వేడుకలు

జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీకి శుభాకాంక్షలు తెలిపిన ఉద్యోగులు

సంగారెడ్డి, జూన్ 28 : జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ మంజు శ్రీజైపాల్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో చైర్‌పర్సన్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలు కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో సీఈవో జానకీరెడ్డి, డిప్యూటీ సీఈవో స్వప్న, సూపరింటెండెంట్లు ప్రభాకర్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి, రవిశంకర్, నాగేందర్, సాయికుమార్, విజ్ఞాన్, సులోచన, సంతోషి, మంజుల, అమరేందర్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వై.నర్సింహులు యాదవ్, రాహుల్, కార్యాలయ సిబ్బంది సీహెచ్ నర్సింహులు, రమేశ్, సుజాతమ్మ, జిల్లాలోద్దీన్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ కార్యాలయంలో..

నారాయణఖేడ్, జూన్ 28: నారాయణఖేడ్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జడ్పీ చైర్‌పర్సన్ మంజూశ్రీ జైపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో నాయకులు రవీందర్‌నాయక్, పరశురామ్, నగేశ్, ముజామిల్, దస్తగిర్‌లు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకపోతే మూసివేస్తాం

సాహితీ దవాఖానను తనిఖీ చేస్తున్న జిల్లా వైద్యాధికారి గాయత్రీదేవి బృందం

సంగారెడ్డి కలెక్టరేట్, జూన్ 28 : జిల్లాలోని దవాఖానలు నిబంధనలు పాటించాలని, లేనిపక్షంలో వాటిని మూసి వేయిస్తామని జిల్లా వైద్యాధికారి డాక్టర్ గాయత్రీదేవి హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని పలు ప్రైవేట్ వైద్య సంస్థలను ఆమె తనిఖీ చేశారు. ఈ క్రమంలో సాహితీ దవాఖానలో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న స్కానింగ్ సెంటర్‌ను మూసివేశారు. ఈ సందర్భంగా గాయత్రీదేవి మాట్లాడుతూ.. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆదేశాల మేరకు కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆధ్వర్యంలో జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ ప్రకారం అనుమతి కోసం గత ఏప్రిల్ నుంచి జూన్ 15 వరకు ధరఖాస్తు చేసుకున్న వైద్య సంస్థల వివరాలను జిల్లా కలెక్టర్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని తెలిపారు. ఎలాంటి అభ్యంతరాలు ఆరోగ్య శాఖ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఇప్పటివరకు ఎవరైనా దరఖాస్తు చేసుకోని వారు జూలై 5లోగా చేసుకోవాలని, లేని పక్షంలో రూ.2 లక్షల జరిమానా విధించి సంబంధిత సంస్థలను మూసివేయిస్తామని ఆమె స్పష్టం చేశారు.

కాలుష్య సమస్యపై అధికారులకు ఫిర్యాదు

జిన్నారం, జూన్ 28 : ఖాజీపల్లి, గడ్డపోతారం గ్రామాల కాలుష్య సమస్యపై ఖాజీపల్లి జేఏసీ నాయకులు పీసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శుక్రవారం న్యాయవాది, పర్యావరణవేత్త దండే రమాకాంత్ ఆధ్వర్యంలో ఖాజీపల్లి కాలుష్య నియంత్రణ పోరాట సమితి జేఏసీ నాయకులు సనత్‌నగర్‌లోని పీసీబీ కార్యాలయంలో టాస్క్‌ఫోర్స్ అధికారి ప్రసన్నారాణి, జోనల్ కార్యాలయంలో పీసీబీ ఈఈ కుమార్ పాశక్‌కు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కుమార్‌యాదవ్, కుమ్మరి మహేశ్, శ్రావణ్, అరికెల మహేశ్, నాగరాజు, సురేశ్, కొండ వెంకట్, భరత్‌చారి, హుస్సేన్, బాలు, నర్సింహ పాల్గొన్నారు.

బడంపేట రాచన్నస్వామి హుండీ లెక్కింపు

కోహీర్, జూన్ 28 : మండల పరిధిలోని బడంపేట రాచన్నస్వామి ఆలయ హుండీని శుక్రవారం లెక్కించారు. ఉమ్మడి మెదక్ జిల్లా దేవాదాయ, ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శివరాజు ఆధ్వర్యంలో హుండీని తెరిచారు. స్వామి వారికి భక్తులు సమర్పించిన నగదును లెక్కించగా రూ.2.55 లక్షల ఆదాయం ఆలయానికి సమకూరిందని ఆల య కార్యనిర్వహణాధికారి శివరుద్రప్ప వెల్లడించారు. అంతకు ముందు ఆలయ గర్భగుడిలోని శివలింగానికి అభిషేకం, బిల్వార్చన, కుంకుమార్చన, మహామంగళహారతి, తదితర పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జగదీశ్వర్ స్వామి, శివానంద్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చరర్ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

అందోల్, జూన్ 28 : నెహ్రూ మెమోరియల్ డిగ్రీ కళాశాల జోగిపేటలో 2024-25 విద్యా సంవత్సరానికి గెస్ట్ లెక్చరర్ల పోస్టులకు ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ రమేశ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఖాళీగా ఉన్న కంప్యూటర్ సైన్స్, ఆర్గం, తెలుగు, చరిత్ర, పొలిటికల్ సైన్స్ పోస్టులు ఉన్నాయని తెలిపారు. వీటిని తాత్కాలిక పద్ధతిలో భర్తీ చేయనున్నామన్నారు. అర్హులు జూలై 2వ తేదీ సాయంత్రం 5 వరకు పూర్తి ధ్రువపత్రాలను కళాశాలలో అందజేసి 4న ఉదయం 10 గంటలకు సంగారెడ్డి తారా డిగ్రీ కళాశాలలో జరిగే ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు.

అతిథి అధ్యాపకుల కోసం..

సంగారెడ్డి కలెక్టరేట్, జూన్ 28: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల భర్తీ కోసం దరఖాస్తులను కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ అరుణాభాయి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కంప్యూటర్ సైన్స్, తెలుగు, ఉర్దూ మాధ్యమంలో హిస్టరీ, పొలిటికల్ సైన్స్ సబ్జెక్టుల్లో ఒకటి చొప్పున పోస్టులు భర్తీ చేయనున్నట్టు పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు జూలై 2వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థుల ఆందోళన

సంగారెడ్డి, జూన్ 28 : జిల్లా కేంద్రం సమీపంలోని ఎంఎన్ఆర్ మెడికల్ కళాశాల క్యాంటీన్‌లో ఆహారంలో పురుగులు వచ్చాయని దీన్ని ఎలా తింటారని శుక్రవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో మెడికల్ విద్యార్థులు అందోళన చేపట్టారు. మూడు రోజుల క్రితమే ఫుడ్ ఇన్స్‌పెక్టర్ వచ్చి మెస్‌లపై తనిఖీలు నిర్వహించిన విషయం విధితమే. భోజనంలో చేసేందుకు విద్యార్థులు వెళ్లగా పెద్ద పెద్ద పురుగులు రావడంతో ఉలిక్కిపడిన విద్యార్థులు ఉన్నతాధికారులకు వివరించిన స్పందన లేదని వాపోయారు. ఎంఎన్ఆర్ కళాశాల యాజమాన్యం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అక్రమ దందాపై అధికారుల కొరడా

తెల్లాపూర్‌లో నీటి ట్యాంకర్‌ను సీజ్ చేసిన కమిషనర్, తహసీల్దార్

రామచంద్రాపురం, జూన్ 28 : తెల్లాపూర్‌లో అక్రమ నీటి దందాపై అధికారులు కొరడా ఝుళిపించారు. అక్రమార్కులు బోర్లు వేసి ఇష్టానుసారంగా నీటిని తోడుతూ ట్యాంకర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తు కాసులు పోగేసుకుంటున్నారు. ఈ విషయమై తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈశ్వరిగారి రమణ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన కలెక్టర్ రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు వెంటనే అక్రమ నీటి తరలింపును అడ్డుకోవాలని ఆదేశించారు. దీంతో మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, తహసీల్దార్ సంగ్రామ్‌రెడ్డి, ఆర్ఐ శ్రీకాంత్ కొల్లూర్ పోలీసుల సహకారంతో తెల్లాపూర్‌లో అక్రమంగా ట్యాంకర్స్‌లో నీటిని నింపుతున్న ప్రాంతానికి వెళ్లి ఐదు ట్యాంకర్లను సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. యజమానులపై కేసులు నమోదు చేయమని పోలీసులకు సూచించినట్లు అధికారులు తెలిపారు.

ఆహార పదార్థాలను కల్తీ చేస్తే చర్యలు

బాయ్స్ హాస్టల్‌లో మెస్ గదిని పరిశీలిస్తున్న ఆహార కల్తీ నియంత్రణ జిల్లా అధికారి

చౌటకూర్, జూన్ 28 : ఫుడ్ సేఫ్టీపై నిర్లక్ష్యం వద్దని, కల్తీ చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆహార కల్తీ నియంత్రణ జిల్లా అధికారి ధర్మేందర్ అన్నారు. మండల పరిధిలోని సుల్తాన్‌పూర్ శివారులో ఉన్న జేఎన్‌టీయూలో బాయ్స్ హాస్టల్ మెస్‌ను ఎఫ్ఎస్ఎస్ఏఐ బృందం, ఫుడ్ సేఫ్టీ ఫ్లయింగ్ స్క్వాడ్, మొబైల్ ప్రయోగశాలను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, ఫుడ్ సెఫ్టీ కమిషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం వారు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాసిరకం ఆహార పదార్థాలు, తేదీ ముగిసిన ఆహారాలను ప్రజలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, ఇతర ఆహార వ్యాపారాలను హెచ్చరించారు.

మహిళకు శస్త్ర చికిత్స.. తిత్తి తొలిగింపు

తొలిగించిన తిత్తిని చూయిస్తున్న వైద్యులు

రామచంద్రాపురం, జూన్ 27 : ఓ మహిళకు శస్త్ర చికిత్స నిర్వహించి తిత్తిని తొలిగించినట్లు మెడికవర్ దవాఖాన వైద్యులు తెలిపారు. ఆర్సీపురం డివిజన్‌లోని కానుకుంటలో ఉన్న మెడికవర్‌లో వైద్యులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు తెలిపారు. శ్వాస తీసుకోవడంలో తీవ్రమైన ఇబ్బంది, నడువ లేకపోవడం, పొత్తికడుపు పెద్దగా మారడంతో ఓ 40ఏళ్ల మహిళ సోమవారం మెడికవర్ దవాఖానకు చికిత్స నిమిత్తం వచ్చారు. వెంటనే ఆమెకు వైద్య పరీక్షలు చేసి పొత్తికడుపు నుంచి తిత్తిని తొలిగించేందుకు వైద్యులు 45 నిమిషాల పాటు ఓపెన్ సర్జరీ చేశారు. రోగి తిత్తి 10కేజీల బరువు ఉందని డాక్టర్ మిధున తెలిపారు. శస్త్ర చికిత్స జరిగిన రోజే రోగిని నడిపించామని, మరుసటి రోజు పూర్తి ఆహారం తీసుకొన్నారని తెలిపారు.

మెడిస్టార్ దవాఖాన ఎదుట ఆందోళన

దవాఖాన ఎదుట ఆందోళన చేస్తున్న మృతుడి బంధువులు

పటాన్‌చెరు, జూన్ 28 : ఇంద్రేశంలో మెడిస్టార్ దవాఖానలో చికిత్స పొందుతున్న యువకుడు మృతి చెందడంతో మృతుడి బంధువులు ఆందోళన చేపట్టారు. మండల పరిధిలోని ఇంద్రేశం గ్రామంలోని మెడిస్టార్ దవాఖానలో ఒక రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆకాశ్‌గుప్తా (24)ను చికిత్సకోసం గురువారం చేర్పించారు. డాక్టర్లు సర్జరీ చేస్తున్న సమయంలో ఆకాశ్ తెల్లవారుజామున మృతి చెందాడు. దీంతో ఆకాశ్ కుటుంబ సభ్యులు డాక్టర్లను నిలదీశారు. చనిపోయేంత తీవ్రస్థాయిలో గాయాలు లేవని మీ నిర్లక్ష్యంతోనే అతడు మృతి చెందాడని ఆరోపిస్తూ నిరసనకు దిగారు. వైద్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆందోళన కొనసాగించారు. చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేయడంతో ఆందోళనను రమించారు. ఈ మేరకు ఆకాశ్ మృతదేహాన్ని పటాన్‌చెరు ఏరియా దవాఖానకు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

వికసించిన బ్రహ్మ కమలం

కోహీర్, జూన్ 28 : జహీరాబాద్ పట్టణంలోని ఎన్జీవో కాలనీలో నివాస ముండే బర్ది పూర్ మాజీ సర్పంచ్ జ్యోతివేణుగోపాల్ రెడ్డి గృహంలో గురువారం రాత్రి బ్రహ్మకమలాలు వికసించాయి. దీంతో జ్యోతివేణుగోపాల్ రెడ్డి దంపతులతో పాటు కాలనీకి చెందిన భక్తులు బ్రహ్మకమలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చెత్త వేస్తే చర్యలు

బొల్లారం, జూన్ 28 : చెత్త వేయడానికి ఏర్పాటు చేసిన ఆటోల్లో కాకుండా ఖాళీ, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే చర్యలు తప్పవని శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ మంగతాయారు ఆదేశాల మేరకు బీరప్ప బస్తీకి చెందిన పలువురు చెత్తను ఆటోల్లో కాకుండా బహిరంగ ప్రదేశాల్లో పార వేయడంపై కౌన్సెలింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్పీలు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ సీజీఎంకు సన్మానం

కంది, జూన్ 28 : మండల పరిధిలోని ఎద్దుమైలారంలోని మెదక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ చీఫ్ జనరల్ మేనేజర్ సుధాకర్‌ను శుక్రవారం ఫ్యాక్టరీ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ నెల 30న ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ సీజీఎం సుధాకర్ పదవీ విరమణ పొందనున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘ నాయకులు, ఉద్యోగస్తులు ఆయనను కలిసి శాలువాతో సత్కరించారు.

బొగ్గు గనుల వేలం నిలిపివేయండి

కొత్త బస్టాండ్ ఎదుట ప్రధాన రహదారిపై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న సీపీఎం నాయకులు

సంగారెడ్డి, జూన్ 28 : కేంద్ర ప్రభుత్వం బొ గ్గు గనుల వేలం పాట ఆపి సింగరేణికి నేరుగా కేటాయించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు అతిమేల మానిక్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఎం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు స్థానిక ప్రభుత్వ అతిథిగృహం నుంచి కొత్త బస్టాండ్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మానిక్ మాట్లాడుతూ.. ప్రైవేట్‌కు అప్పగించే ప్రయత్నాలు విరమించుకుంటే భారీ ఎత్తున ప్రజా ఉద్యమాలు తప్పవన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరం మల్లేశం, సాయిలు, జిల్లా కమిటీ సభ్యులు యాదగిరి, నర్సింహులు, ప్రవీణ్, అశోక్, కృష్ణ, నాగభూషణం, శ్రీనివాస్‌గౌడ్, శివ, అనిల్, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మైనర్‌పై లైంగిక దాడికి యత్నం

నిందితుడికి మూడేండ్ల జైలు శిక్ష

కంది, జూన్ 28 : మైనర్‌పై లైంగిక దాడికి యత్నించిన నిందితుడికి మూడేండ్ల జైల్ శిక్షను విధిస్తూ పోక్సో కోర్టు మొదటి అదనపు న్యాయమూర్తి జయంతి శుక్రవారం తీర్పునిచ్చింది. వివరాలు.. కంది గ్రామానికి చెందిన బేగరి మురళీ (24) 2017 డిసెంబర్ 7న అదే గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికపై లైంగిక దాడికి యత్నించాడు. ఆ బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు అప్పటి సంగారెడ్డి రూరల్ ఎస్సై శివలింగం కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టులో హాజరు పరిచారు. ఈ కేసుకు సంబంధించి అడిషనల్ పీపీ కె.కృష్ణ వాదనలు విన్న న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నిందితుడికి మూడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.2వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. జరిమాన కట్టని పక్షంలో మరో రెండు నెలల సాధారణ జైలు శిక్ష అమలు చేయాలని తీర్పులో వెల్లడించారు. నిందితుడికి శిక్షపడేలా కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేశ్ అభినందించారు.

సైబర్ నేరగాళ్ల చేతి వాటం..

- రూ.5.52 లక్షలు స్వాహా

రాయికోడ్, జూన్ 28 : సైబర్ నేరగాళ్ల చేతివాటంతో పలువురు మోసపోతున్నారని ఎస్సై వెంకట్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని మాటూర్ శివారులో ఉన్న చక్కెర ఫ్యాక్టరీ యజమాని మహేశ్‌బండారి తమ కంపెనీలోని వస్తువుల నిమిత్తం కంపెనీ మెయిల్ ద్వారా మే 29న ఆర్డర్ పెట్టారని తెలిపారు. సైబర్ నేరగాళ్లు తప్పుడు మెసేజ్ ద్వారా ఆయన అకౌంట్ నుంచి రూ. 5,52 లక్షలు స్వాహా చే